నమస్తే తెలంగాణ

# నిపుణ

Guide to Excellence

nipuna

Every Wednesday Free Suppliment

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

2 ఏప్రిల్ 2025

పేజీలు 8

నమస్తే మిత్రమా!

నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?

ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి

96725 33434

మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.

86396 99985

86396 99986

# ఫుట్‌వేర్ డిజైన్ కోర్సులు @ ఎఫ్‌డీడీఐ

ఎవర్‌గ్రీన్ కెరీర్‌లో డిజైనింగ్ రంగం ఒకటి. దీనిలో అనేక రకాలు ఉన్నాయి. అయితే నిత్యనూతనంగా ఉండే పాదరక్షలు, లెదర్ యాక్ససరీస్, లైఫ్‌స్టైల్ వస్తువుల డిజైనింగ్ కూడా చక్కటి ఉపాధి అవకాశాలను అందిస్తుంది. రోజురోజుకు విస్తరిస్తున్న ఈ రంగంలో నిపుణుల కొరతను తీర్చడానికి ఏర్పాటు చేసిన సంస్థ ఎఫ్‌డీడీఐ. ఇది యూజీ, పీజీ, పీహెచ్‌డీ కోర్సులను అందిస్తుంది. దేశవ్యాప్తంగా ఉన్న 12 ఎఫ్‌డీడీఐల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైన నేపథ్యంలో ఆ వివరాలు సంక్షిప్తంగా....



## ముఖ్య తేదీలు

దరఖాస్తు : ఆన్‌లైన్‌లో

చివరితేదీ : ఏప్రిల్ 20

ఎంట్రన్స్ తేదీ : మే 11

వెబ్‌సైట్ : www.fddiindia.com

## ఎఫ్‌డీడీఐ

- ఫుట్‌వేర్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్.
- ఈ సంస్థను కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ 1986లో ఏర్పాటు చేసింది.
- ఎఫ్‌డీడీఐ భారత పరిశ్రమకు సహాయపడుతూ పాదరక్షల తయారీ, తోలు ఉపకరణాలు & జీవనశైలి ఉత్పత్తుల రంగాల్లో నైపుణ్య లోటును పూరిస్తుంది. 2017లో అమల్లోకి వచ్చిన ఎఫ్‌డీడీఐ చట్టం ప్రకారం 'జాతీయ ప్రాముఖ్యత గల సంస్థ' గా గుర్తింపు పొందింది.
- ఈ సంస్థ పాదరక్షల ఉత్పత్తి, తోలు ఉత్పత్తులు, రిటైల్ & ఫ్యాషన్ వ్యాపార నిర్వహణ, ఫ్యాషన్ డిజైన్ రంగాల అభివృద్ధికి అంకితమైన ప్రముఖ విద్యా, శిక్షణా సంస్థ.

## ఎఫ్‌డీడీఐ క్యాంపస్‌లు

- నోయిడా, ఫ్రుస్తగంజ్, చెన్నై, కోల్‌కతా, రోహతక్, చింద్వారా, గుణ, జోధ్‌పూర్, అంకలేశ్వర్, బానూర్, పాట్నా, హైదరాబాద్.

## ఆఫర్ చేస్తున్న కోర్సులు

### యూజీ కోర్సులు

- బ్యాచిలర్ ఆఫ్ డిజైన్ (బీ డిజైన్)- నాలుగేండ్లు - 8 సెమిస్టర్లు
- బీ డిజైన్ (ఫుట్‌వేర్ డిజైన్ అండ్ ప్రొడక్షన్), బీ డిజైన్ (ఫ్యాషన్ డిజైన్)
- బీ డిజైన్ (లెదర్, లైఫ్‌స్టైల్ అండ్ ప్రొడక్ట్ డిజైన్)
- బీబీఏ (రిటైల్ అండ్ ఫ్యాషనల్ మర్చండైజ్)

### పీజీ కోర్సులు

- రెండు సంవత్సరాలు - నాలుగు సెమిస్టర్లు
- ఎం.డిజైన్ (ఫుట్‌వేర్ డిజైన్ అండ్ ప్రొడక్షన్), ఎం.డిజైన్ (ఫ్యాషనల్ డిజైన్)
- ఎంబీఏ (రిటైల్ అండ్ ఫ్యాషన్ మర్చండైజ్)
- పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్

కేశవపంతుల వేంకటేశ్వరశర్మ

### ప్లేస్‌మెంట్స్

- అడిడాస్, బాటా, మ్యాక్స్, స్కెచర్స్, స్నాప్‌డీల్, విశాల్, అప్పెరల్, లైఫ్‌స్టైల్, ఖాదీమ్స్, మిర్జా, పూమా, లిబర్టీ, రిలయన్స్, వీకేసీ, పిడిలైట్, టాటా ఇంటర్నేషనల్, యాక్షన్, రీబాక్ తదితరాలు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌కు వచ్చే ప్రముఖ సంస్థలు.

### అర్హతలు

- డిగ్రీ కోర్సులకు ఇంటర్ ఉత్తీర్ణత, పీజీ కోర్సులకు డిగ్రీ ఉత్తీర్ణత.
- వయస్సు: డిగ్రీ కోర్సులకు 25 ఏండ్లు మించరాదు. పీజీ కోర్సులకు వయోపరిమితి లేదు
- **ఎంపిక**

దేశవ్యాప్తంగా నిర్వహించే ఆల్ ఇండియా సెలక్షన్ టెస్ట్ (ఏఐఎ

- స్‌టీ)-2025 ద్వారా

డిగ్రీ ప్రోగ్రామ్స్‌కు జరిగే పరీక్షలో అనలిటికల్ ఎబిలిటీ, బిజినెస్ ఆప్టిట్యూడ్, డిజైన్ ఆప్టిట్యూడ్, జనరల్ అవేర్‌నెస్, కాంప్రహెన్షన్, గ్రామర్, యూసేజ్

- తదితరాలపై ప్రశ్నలు ఇస్తారు.

దేశవ్యాప్తంగా 12 క్యాంపస్‌లలో ఉన్న సీట్ల సంఖ్య - 2390



